**పత్రిక ప్రకటన** **కాకినాడ జనవరి 31,2020**

జిల్లాలో ఆయిల్ మరియు నేచురల్ గ్యాస్ కార్పోరేషన్ **మల్లవరంలో సముద్రం వెలుపల మూలపాలెం సముద్ర గర్భంలోను పైపులైను పనుల** వలన మత్స్యకారులకు వేట నిషేధ పరిహారం రీయంబర్సమెంట్(తిరిగి చెల్లించడం) సి.ఎస్.ఆర్. నిధులు తప్పని సరిగా చెల్లించాలని జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి ఓ.ఎన్.జి.సి అధికారులను ఆదేశించారు. శుక్రవారం నాడు కాకినాడ కలక్టరేట్ కోర్టుహాల్లో ముమ్మిడివరం శాసనసభ్యులు ఆయిల్ మరియు నేచురల్ గ్యాస్ కంపెని ప్రతినిధులు సంబంధిత శాఖల అధికారులతో పైపు లైను అనుమతులపై కలక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలక్టర్ మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ ఇరిగేషన్,మత్స్యశాఖ,ఫారెస్టు,రెవెన్యూ శాఖ అధికారులతో సమీక్షించి పైపులైను అనుమతులకు చర్యలు చేపడతామని తెలిపారు. ఈ విషయంపై ఓఎన్జీసి, సంబంధిత శాఖల అధికారులతో పక్షానికి ఒకసారి సమీక్ష నిర్వహించి అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. మత్స్యకారులకు వేట నిషేధం వలన జీవనభృతి కొరకు పరిహారం తప్పని సరిగా చెల్లించాలని కలక్టర్ ఓఎన్జీసి అధికారులను ఆదేశించారు. అలాగే రియంబర్స్ మెంట్, ప్రోజెక్టు విలువలో 2 శాతం సిఎస్ఆర్ నిధులు విడుదల చేయాలని కలక్టర్ ఆదేశించారు. ఏఏ గ్రామముల ద్వారా పైపు లైను వేస్తారో భూముల విలువ చెల్లించాలన్నారు. ఎన్ని రోజులు పనులు జరిగుతాయో అన్ని రోజులకు మత్స్యకారులకు పరిహారం చేల్లించాలని సూచించారు. గతంలో గుర్తించిన లబ్ధితదారులతో పాటు కొత్తగా అర్హతగల కుటుంబాల లబ్దిదారులను గుర్తించాలని కలక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం నిర్ణయించిన రోజు వారీ వేతనాలను వారికి చేల్లించాలన్నారు. ఈ పైపులైను పనుల్లో స్థానికులకు ఉపాధి కల్పించాలని, వికాస ద్వారా వారికి నైపుణ్యాల పెంపుదలను శిక్షణ ఇస్తామని కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి తెలిపారు. ఓఎన్.జి.సి. జాతీయ ప్రోజెక్ట్ అయినందున లబ్దిదారులకు చెల్లించే పరిహారం బ్యాంకు ఖాతాలో జమ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో పాల్గొన్న ముమ్మిడివరం శాసన సభ్యులు పొన్నాడ వెంకట సతీష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఆయిల్ కంపెనీ కొత్త పైపు లైన్ వేయడం వలన మత్స్యకారులకు జీవనోపాధి కోల్పోతారు గనుక వారికి వేట నిషేధ పరిహారం చెల్లించాలని కోరారు. ప్రోజెక్ట్ పూర్తి చేసే వరకు వారికి పరిహారం చెల్లించాలని సిఎస్ఆర్ నిధులు ఇవ్వాలని అలాగే ప్రోజెక్ట్ పూర్తి చేయడానికి గడువు పెంచితే అప్పటి వరకు పరిహారం చెల్లించాలన్నారు. నదీ గర్భంలో డ్రెడ్జింగ్ చేయుట వల్ల మత్స్యకారులకు వేట ఉండదని , వారికి లబ్ది చేకూర్చాలన్నారు. కనీస వేతనం చొప్పున 25 రోజులకు ముందు ఇవ్వాలన్నారు. ఏ గ్రామాల ప్రక్క నుండి పైపులైన్ వేస్తారో ఆయా గ్రామాలు స్థానికులకు పని కల్పించాలన్నారు . సిఎస్ఆర్ నిధులను పైపు లైన్ వెళ్ళే సంబంధిత గ్రామాలు అభివృద్ధికి ఖర్చు చేయాలని కోరారు. ఓ.ఎన్.జి.సి. ఎగ్జిక్యుటివ్ డైరెక్టర్ అరవింద్ మార్చలే మాట్లాడుతూ పైపు లైను ప్రోజెక్ట్ లో భూముల యొక్క విలువకు ధర చెల్లిస్తామన్నారు. అలాగే ఆయా భూముల్లో చెట్లు, ఇసుక ఎంత విలువ తదితర వాటికి నిర్ణయించించిన విలువ, అలాగే పంటకు పరహారం చెల్లిస్తామని తెలిపారు. ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించి ప్రోజెక్ట్ లో ప్రభావితమయ్యే వాటికి పరిహారం చెల్లింపుకు తగు చర్యలు చేపడతామని తెలిపారు.

ఈ సమీక్షా సమావేశంలో జేసి జి.లక్ష్మీశ , డిఆర్ఓ ఎస్.వి.ఎస్.సుబ్బలక్ష్మి, సిపిఓ రత్నంబాబు, అమలాపురం ఆర్.డి.ఓ. భవానీ ప్రసాద్ , ఓఎన్.జి.సియచ. ప్రోజెక్ట్ మేనేజరు అనిల్ చౌదరి, జనరల్ మేనేజర్ వైయుబి రావ్, మేకా హేమంత్ కుమార్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )